గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను మర్యాద పూర్వకంగా కలిసిన సామాజిక కార్యకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ పెండెం కృష్ణకుమార్

గవర్నర్‌ను కలిసిన సామాజిక కార్యకర్త

మన్సూరాబాద్, అక్టోబర్ 22: గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్, సామాజిక కార్యకర్త డాక్టర్ పెండెం కృష్ణకుమార్ మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాలు, స్వచ్ఛ భారత్, టీబీ రహిత సమాజ నిర్మాణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్‌కు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ వివరించారు. ప్లాస్టిక్ రహిత తెలంగాణ కోసం పాఠశాలల్లో చేపడుతున్న అవగాహన సదస్సులు, జూట్ బ్యాగుల పంపిణీతో పాటు వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను నాలుగు పర్యాయాలు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించినందుకు డాక్టర్ పెండెం కృష్ణకుమార్‌ను గవర్నర్ అభినందించారు. పేద ప్రజల సంక్షేమం, సమాజ హితం కోసం చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలను పొందాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపినట్లు డాక్టర్ పెండెం కృష్ణకుమార్ తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

కందుకూరు, అక్టోబర్ 22: కటికపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు యాదయ్య మృతి చెందడంతో మాజీ సర్పంచ్ బుడ్డోల్ల నరేందర్ గౌడ్ దంపతులు రూ.12వేలను వారి కుంటుంబానికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది బాల కృష్ణ, మేకం శివ, ఎట్ల పద్మమ్మ, పోచమ్మ పాల్గొన్నారు.

విరాళం

కొత్తగూడలో నూతనంగా నిర్మిస్తున్న సత్య సూర్యనారాయణ వాసవి రామలింగేశ్వర అంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి కొత్తగూడ క్రాస్ రోడ్డులోని హైదరాబాద్, టెక్నో స్కూల్ అధినేత రఘురాం రెడ్డి తన వంతుగా రూ.లక్షా వెయ్యి నూట పదహారు ప్రకటించారు. అందులో భాగంగా రూ.50,116 అందజేశారు.

– కందుకూరు, అక్టోబర్ 22

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, అక్టోబర్ 22: ఆపదలో ఆదుకునే సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. హస్తినాపురం నార్త్ కాలనీకి చెందిన నిర్విక(6) గుండె సంబంధ సమస్యతో బాధపడుతోంది. చికిత్స చేయించేందుకు ఆర్థిక స్థోమత సరిపోక బాలిక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సంప్రదించారు. ఆయన సిఫారసుతో రూ.2లక్షల ఎల్ఓసీ మంజూరయ్యింది. ఆ చెక్కును మంగళవారం బాలిక కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలుగుతామన్నారు. ఎల్ఓసీని సద్వినియోగం చేసుకుని, బాలికకు సరైన వైద్య సహాయాన్ని అందించాలని సూచించారు.

బాలిక కుటుంబ సభ్యులకు ఎల్‌హోసీ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత

ఆర్కేపురం, అక్టోబర్ 22: మనుషుల అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చని సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామ కృష్ణ, సూపర్‌వైజర్ నారాయణమ్మ అన్నారు. మంగళవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ హయత్‌నగర్ ప్రాజెక్ట్ లోన సరూర్‌నగర్ ఆధ్వర్యంలో స్థానిక శిశు సంక్షేమ శాఖ హాల్‌లో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచ వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. ఆదిలోనే దీన్ని అడ్డుకుంటే మన ఆడపిల్లలను రక్షించుకోవచ్చన్నారు. ప్రతి రోజు ఎంతో మంది మహిళలు దీని బారిన పడుతున్నారని చెప్పారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వారు ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గీత, అంబదాసింగ్, చెన్న కేశవ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ఆర్కేపురం, అక్టోబర్ 22: విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని శివాని మహిళా కళాశాల చైర్మన్ పి.రామ్‌రెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ వెదిరే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తపేట లోని శివాని మహిళా కళాశాలలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ క్యాపిటల్ సహకారంతో యశోద హాస్పిటల్, ఎంజేఎం హాస్పిటల్, మాక్స్ విజన్, క్లౌవ్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బెస్ట్ క్యాన్సర్, డెంటల్ పరీక్షలు, కంటి పరీక్షలు, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, విద్యార్థులు, హాస్పిటల్స్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సదర్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

మాదన్నపేట అక్టోబర్ 22: దిపావళి మరుసటి రోజు యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సదర్ మేళాను యాదవులు విజయవంతం చేయాలని సోమవారం చావుని ఉప్పర్‌గూడ యాదవ్ సంఘం ప్రతినిధులు కోరారు. సోమవారం చావుని రామాలయంలో యాదవ సంఘం పెద్దలు సదర్ పోస్టర్ ఆవిష్కరించారు. నంబర్ 1న చావుని చంచల్‌గూడ చౌరస్తాలో నిర్వహిస్తునట్లు సంఘం ప్రతినిధి నిరంజన్ యాదవ్ తెలిపారు. నిజాం కాలం నుంచి నిర్వహిస్తున్న సదర్ మేళా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తునట్లు ప్రతినిధి రాంపాల్ యాదవ్ తెలిపారు. సంపత్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాజు యాదవ్, ధన్‌రాజ్ యాదవ్, అజయ్ యాదవ్, ప్రమోద్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన

కందుకూరు, అక్టోబర్ 22: ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని లింక్ వర్కర్ స్కీం జిల్లా కో-ఆర్డినేటర్ రాందెడ్డి తెలిపారు. నేదునూరు గ్రామంలో ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ ప్రాజెక్టు ద్వారా 9,10, తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడు వ్యసనాలకు లోనుకావద్దని సూచించారు. లింక్ వర్కర్ లలిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐహెచ్‌ఆర్‌ఓ దక్షిణ భారత్ అధ్యక్షుడిగా కాజిమ్ అలీ హష్మీ

మాదన్నపేట, అక్టోబర్ 22: ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ దక్షిణ భారత అధ్యక్షుడిగా హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ నియమితులయ్యారు. ఆర్గనైజేషన్ వైస్ చైర్‌పర్సన్ కెప్టెన్ రామ్ ఆర్య మంగళవారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాజిమ్ అలీ మాట్లాడుతూ.. మానవాళి ప్రయోజనాల కోసం కృషి చేస్తానని.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఐహెచ్‌ఆర్‌ఓ దక్షిణ భారత ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

వృద్ధుడు అదృశ్యం

నాగిరెడ్డి పుల్లారెడ్డి (ఫైల్)

సైదాబాద్, అక్టోబర్ 22: వృద్ధుడు అదృశ్యమైన ఘటన మంగళవారం సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సరస్వతినగర్ కాలనీ రోడ్-4లో నివసించే నాగిరెడ్డి పుల్లారెడ్డి (72) మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆయన అచూకీ కోసం కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఫలితం లేకపోవటంతో సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అజంపురా మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

మహిళ లకు కుట్టు మిషన్లు పంపిణీ

సైదాబాద్, అక్టోబర్ 22: ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా రాణించాలనే లక్ష్యంతో కుట్టు మిషన్లను అందజేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. అజంపురా డివిజన్ పరిధిలోని మహిళలకు మంగళవారం కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వటంతోపాటు వారికి జాబ్ వర్క్, మార్కెటింగ్ అవకాశాలను కల్పించటం జరుగుతుందని, శిక్షణ పూర్తిచేసుకొన్న మహిళలకు మాత్రమే మిషన్లు అందజేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా డివిజన్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అజంపురా డివిజన్ మజ్లీస్ పార్టీ నాయకులు అబ్రార్, ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు నజ్మా తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ సమస్యలు పరిష్కరించాలి

హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు చిలుక నర్సింహారెడ్డి

ఎల్బీనగర్, అక్టోబర్ 22: వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ఉద్యోగుల శాఖా పరంగా ఉన్న సాఫ్ట్‌వేర్ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించామని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుకా నర్సింహారెడ్డి తెలిపారు. ఎల్బీనగర్‌లోని తెలంగాణ వ్యవసాయ మార్కెట్‌కమిటీ సెంట్రల్ ఫోరం కార్యాలయంలో అధ్యక్షుడు చిలుకా నర్సింహారెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు చిలుకా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పత్తి, ధాన్యం కొనుగోళ్లలో ఏర్పడే సమస్యలను సమగ్ర సర్క్యూలర్ ద్వారా అన్ని జిల్లాల అధికారులకు తెలియజేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను కోరాలని నిర్ణయించామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతభత్యము స్వయంగా డ్రా చేసుకునే వసతి ఉండేదని, తిరిగి ప్రస్తుతం మరలా అదే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్ కమిటీ ఉద్యోగులు రైతులకు మరింత చేరువై ప్రస్తుతం ఉన్న ప్రజా రైతు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ఉద్యోగులను కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం ప్రధాన కార్యదర్శి ముఖ్రం, సహా అధ్యక్షుడు ఈ.వెంకటేష్, కోశాధికారి చంద్ర శేఖర్, సెంట్రల్ యూనియన్ ఈసీ సభ్యుడు నోముల సంతోష్, రాజేశ్వరి, అన్ని జిల్లాల ఫోరం అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ ఘసియుద్దీన్ జన్మదినం సందర్భంగా ఉద్యోగుల సంఘం నేతల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

రూ.4వేల కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలి

● బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి ● బీఎన్‌రెడ్డినగర్‌లో భారీ ర్యాలీ

వనస్థలిపురం, అక్టోబర్ 22: విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం విద్యార్థులతో కలిసి బీఎన్‌రెడ్డినగర్‌లో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యపట్ల రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపించడం లేదన్నారు. రూ.4వేల కోట్ల ఫీజు బకాయిలు ఉన్నా నిధులు విడుదల చేయడం లేదన్నారు. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి తెస్తున్నారన్నారు. అరకొరగా ఇచ్చే స్కాలర్‌షిప్‌లను సమయానికి ఇవ్వడం లేదన్నారు. డే స్కాలర్‌కు రూ.20వేల స్కాలర్‌షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ప్రైవేటు యూనివర్సిటీల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ స్టడీ సర్కిల్‌కు రూ.200 కోట్లు కేటాయించాలని, హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొరిగె మల్లేశ్ యాదవ్, పగిళ్ల సతీశ్, కిశోర్ యాదవ్, అనిల్‌కుమార్, భాను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్‌పై పెంపుడు తండ్రి లైంగికదాడి.. జీవితఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ): కంటికి రెప్పలా కాపాడాల్సిన పెంపుడు తండ్రి సెలవులపై వచ్చిన మైనర్ బాలిక(13)పై లైంగికదాడికి పాల్పడిన మారు తండ్రి మహ్మద్ ఖాజా(40)కు యావజ్జీవ కారాగారశిక్ష, రూ.30వేల జరిమానా విధిస్తూ.. బాధిత బాలికకు రూ.12లక్షల పరిహారం అందచేయాలని రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి హరీశ్ తీర్పునిచ్చారు. అదనపు పీపీ కోమలత కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లికి చెందిన నిందితుడు మహ్మద్ ఖాజా బాలిక తల్లిని వివాహం చేసుకున్నాడు. అనంతరం బాలిక తల్లి మరణించడంతో కస్తూర్బా గాంధీ పాఠశాలలో 8వ తరగతి చదువుతుండగా తన కూతురుకి టీసీ ఇచ్చి పంపించాలని నిందితుడైన మారు తండ్రి పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కోరడంతో ఉపాధ్యాయురాలు బాలికకు విషయం తెలిపి ఆరా తీయగా బాలిక ఇక్కడే స్కూల్‌లో చదువుకుంటానని తన మారు తండ్రితో వెళ్లనని తేల్చి తెలిపింది. అంతే కాకుండా 2023 దసరా సెలవులకు ఇంటికి తీసుకెళ్లి బెదిరించి బలవంతంగా లైంగికదాడి చేశాడని తెలపడంతో ఉపాధ్యాయురాలు అబ్దుల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసునమోదు చేసిన పోలీసులు నిందితుడు మహ్మద్ ఖాజాను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

ఎల్లమ్మ ఆలయానికి ఎలక్ట్రిక్ డోలు డొనేషన్

చంపాపేట, అక్టోబర్ 22: కొంగరకలాన్ సమీపంలోని రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానానికి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి మాజీ ధర్మకర్త కాంగ్రెస్ పార్టీ నాయకుడు బసిగూడెం జంగారెడ్డి తన సొంత కర్చులతో రూ.51వేల విలువచేసే అటో మెటిక్ ఎలక్ట్రిక్ డోలును మంగళవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి మోహన్‌రావుకు, దేవాలయ కమిటీ సీనియర్ సభ్యులు కాశి, నిఖిల్, సాయిరామ్ సమక్షంలో అందజేసినట్లు తెలిపారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భగా ఆలయ నిర్వాహకులు దాతను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బసిగూడెం సోమనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జైళ్ల శాఖ ఐజీ రాజేశ్

జైళ్ల శాఖలో మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభం

మాదన్నపేట, అక్టోబర్ 22: జైలు అధికారులు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉన్నదని తెలంగాణ జైళ్లశాఖ డీజీ సౌమ్యా మిశ్రా అన్నారు. పలు కార్యక్రమాలు నిర్వహించి చట్టాలపై ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ న్యూఢిల్లీ సహకారంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ కొత్త క్రిమినల్ చట్టాలపై జైలు అధికారులకు సెన్సిటైజేషన్ -2023 అనే అంశంపై నిర్వహించిన మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ శిక్షణ తరగతులకు మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ.. పలు రాష్ట్రాల నుంచి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఐజీలు రాజేశ్, మురళీబాబు, న్యాయ వ్యవస్థ నుంచి ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని

కందుకూరు, అక్టోబర్ 22: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని మండల విద్యాధికారి నరసింహ తెలిపారు. మంగళవారం నేదునూరు ప్రభుత్వ మోడల్ స్కూల్‌ను సందర్శించి.. విద్యార్థులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా? మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణుప్రియ, ఎడ్యూకేషన్ ఇంజినీయర్ శ్రీనివాస్, డీప్యూటి డీఈ ఖలీముద్దీన్, సీఆర్‌పీ వెంకటేశ్. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ దేవాలయ కమిటీ ఎన్నిక

హయత్‌నగర్, అక్టోబర్ 22: హయత్‌నగర్ మండల కార్యాలయ ఆవరణంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయ నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు పారంద స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఎర్ర రవీందర్, ఉపాధ్యక్షుడిగా జోరల నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా దాసరమోని కృష్ణ, కోశాధికారిగా పిట్టల జంగయ్య, ఉప కోశాధికారిగా ముత్యం శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా కె.సతీశ్, సహాయ ఉప కోశాధికారిగా కొమ్ము శ్రీధర్, సహాయ కార్యదర్శిగా బండారి సురేశ్, సంస్కృతిక కార్యదర్శులుగా ఒరుగంటి రవిబాబు, బుట్టి శివ, జోరల రాజు, ప్రచార కార్యదర్శులుగా శివరాత్రి మధు, మార్కండేయ, పలువురు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కార్పొరేటర్లు నవజీవన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పలువురు నాయకులు

హయత్‌నగర్, అక్టోబర్ 22: సికింద్రాబాద్ ముత్యాలమ్మ అమ్మవారిని కాళ్లతో తన్ని అవమానించిన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం హయత్‌నగర్ పోచమ్మ బస్తీ మహిళల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఫ్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, బస్తీవాసులు సునీత, మహేశ్వరి, స్వప్న, గాయత్రి, శ్యామల, వేదశ్రీ, మురళి, రాజేందర్, రాజేశ్, వెంకటేశ్, చందు, శ్రీకాంత్, అవినాశ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు గంగని శ్రీను, చారి, మహేశ్, యాదగిరి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత..

హయత్‌నగర్, అక్టోబర్ 22: పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా తీసుకోవాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. మంగళవారం హయత్‌నగర్ డివిజన్‌లోని నరసింహారావు నగర్‌లో జీహెచ్ఎంసీ శానిటేషన్ అధికారులు పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ నోడల్ ఆఫీసర్ పూర్ణ నాయక్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, జవాన్ యాదయ్య, సూపర్‌వైజర్ మధు, సిబ్బంది కాలనీవాసులు శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంపై విద్యార్థులకు అవగాహన

కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆయుష్ అధికారులు

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS : AT : HYDERABAD.
O.S. No. 4713 of 2024
Between:
Smt. Pandiya Meena & others
...Plaintiffs
And
To all concerned & another
...Defendants
To
All Concerned
NOTICE
Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Sri Pandia Padam Kumar and the same is posted on 04-11-2024. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court on 04-11-2024 at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.
By the Order of the Court
PAWAN KUMAR AGARWAL, Advocate
Counsel for the Petitioners
Phone: 9246530236

వాసవి నిలయంపై మందుబాబుల దౌర్జన్యం

కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు

వనస్థలిపురం, అక్టోబర్ 22: చింతలకుంటలోని వాసవి నిలయంపై మద్యం మత్తులో కొంతమంది యువకులు దౌర్జనం చేశారు. అడ్డుకోబోయిన వారిపై దాడికి దిగారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం. శనివారం అర్ధరాత్రి సమయంలో కొంత మంది యువకులు వాసవి నిలయం గెట్ నంబర్ 1 వద్ద నిలబడి మద్యం సేవిస్తున్నారు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది వారికి అడ్డు చెప్పడంతో వారిపై దాడికి దిగారు. దీంతో వాసవి కమ్యూనిటీ కమిటీ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న రవీందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డిపై కూడా దాడి చేశారు. కమ్యూనిటీలోకి ప్రవేశించి అలజడి సృష్టించారు. లోపల ఉన్న ట్రాఫిక్ కోన్‌లతో విరుచుకుపడ్డారు. దాడిలో అక్కడ ఉన్న పలువురికి గాయాలయ్యాయి. దీంతో బాధితులు 100 నంబర్‌కు ఫోన్ చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితులను ఉదయ్, సాయి కృష్ణ, కార్తిక్ మరో ముగ్గురు దాడిలో పాల్గొన్నట్లు గుర్తించారు. నిందితుల్లో నలుగురిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు.

భవనంపైనుంచి పడి ఎలక్ట్రీషియన్ మృతి

వనస్థలిపురం, అక్టోబర్ 22: ఎలక్ట్రీషియన్ పని చేస్తూ ప్రమాద వశాత్తు భవనంపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గడియ గౌరారం గ్రామానికి చెందిన నరమోని జంగయ్య(27) నగరంలో నివాసముంటూ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ సమీపంలోని హై రైస్ నిర్మాణ సంస్థలో పనికి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో రెండో అంతస్తు నుంచి కిందపడి పోయాడు. దీంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు ఆందోళనకు దిగారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మైనర్ కిడ్నాప్, లైంగికదాడి.. జీవితఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 22(నమస్తే తెలంగాణ): ప్రేమ పేరుతో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి లైంగికదాడి చేసిన నిందితుడు తన్నీరు రాజు (27)కు జీవిత ఖైదు, రూ.26వేల జరిమానా విధిస్తూ, బాధిత బాలికకు రూ.10లక్షల పరిహారం అందచేయాలని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పునిచ్చింది. ప్రత్యేక పీపీ బర్ల సునీత కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కందుకూరు మండలానికి చెందిన నిందితుడు తన్నీరు రాజు హైదరాబాద్‌కు వలస వచ్చి మేస్త్రి పని చేస్తూ ఉండేవాడు. అయితే అతను పని చేసే ఇంటి దగ్గర సిమెంట్ ఇటుకలను తయారు చేస్తూ బాధిత బా